అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 24 మే 2023

లెల్లెల నర్సమ్మకు జోహార్లు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ

తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తల్లి గారు లెల్లెల నర్సమ్మ (90) మంగళవారం మృతి చెందింది. నర్సమ్మ సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	40.5	23.0
సూర్యాపేట	40.2	32.0
యాదాద్రిభువనగిరి	41.5	30.5

నకిలీ విత్తనాలపై నజర్..!

అన్నదాతలను నిండా ముంచుతున్న నకిలీ విత్తనాలు, ఎరువులపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు, వ్యవసాయశాఖాధికారులు దృష్టిసారించారు. నిబంధనలు పాటించకుండా, అక్రమాలకు పాల్పడుతున్న కంపెనీలు, వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో వానకాలం సీజన్‌లో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతేడాది నల్లగొండ జిల్లాలో సీడ్ యాక్టు కింద 17 కేసులు నమోదు చేశారు. ప్రతి సీజన్‌లోనూ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది డీలర్లు అధిక డబ్బుకు ఆశపడి అమ్మకాలు చేస్తున్నారు. వీరికి అడ్డుకట్ట వేసేందుకు ఈ నెల 17 నుంచి డీలర్లందరూ క్రయవిక్రయాలు, స్టాక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, ప్యాకెట్లపై ఎక్కడ తయారు చేశారు.. మొలక శాతం, జన్యు స్వచ్ఛత తదితర విషయాలను పరిశీలించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

- ప్రత్యేక బృందాలతో ఎరువుల దుకాణాల్లో తనిఖీలు
- నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసులు
- ఇకనుంచి ఆన్‌లైన్‌లో క్రయవిక్రయాలు, స్టాక్‌వివరాల సమాచారం
- కొనుగోళ్లలో జాగ్రత్తగా ఉండాలని అధికారుల సూచన
- వానకాలం సీజన్‌కు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు



నవతెలంగాణ-నల్లగొండ

నకిలీ విత్తనాలు, ఎరువులపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. నకిలీ కేటుగాళ్లపై ఉక్కుపాదం మోపుతూ పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. రైతులను నకిలీ విత్తనాల బెడద నుంచి కాపాడేందుకు ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. విత్తన కంపెనీలు కొన్ని ఈ నిబంధనలు పాటించకుండా పుట్టగొడుగుల్లా మార్కెట్‌లోకి వస్తున్న నేపథ్యంలో విత్తనాల ప్యాకెట్లపై ఎక్కడ తయారు చేశారు..? ఎక్కడ ప్యాకింగ్ చేశారు.? ఎవరు మార్కెట్ చేస్తున్నారనే సమాచారంతో పాటు అందులో మొలక శాతం, జన్యు స్వచ్ఛత తదితర విషయాలపై ఆరా తీస్తున్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

నకిలీ విత్తనాలు అరికట్టేందుకు చర్యలు..

జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు ఎరువుల దుకాణాలపై ఇప్పటికే తనిఖీలు నిర్వహిస్తున్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్టు తమ దృష్టికి వస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 34 మండలాలు ఉన్నాయి. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీస్ అధికారులకు ఉత్తర్వులు తయారు చేశారు . దీంతో పాటు మండలానికో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీలో తహసీల్దార్, ఎస్ఐ, వ్యవసాయ శాఖ అధికారులు ఉంటారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. నష్టం వాటిల్లినప్పుడు రసీదు ఉంటేనే ప్రభుత్వం తరపున సాయం అందే వీలుంటుందని, లేదంటే నకిలీ విత్తనాలతో నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. కాగా, ఇటీవల జిల్లా బృందం పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అయితే బృందాలు వచ్చే విషయం నకిలీలకు ముందే తెలియడంతో ఆ రోజు షాపులు మూసి ఉంచారని సమాచారం. దీంతో అధికారులు అక్కడక్కడ నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి వెళ్లారు.

జిల్లాలో దాడులతో కేసులు నమోదు...

నల్లగొండ జిల్లాలో మొత్తం 950 విత్తన డీలర్లు ఉన్నారు. అయితే, సీజన్‌లో రైతుల డిమాండ్‌కు అనుగుణంగా సకాలంలో విత్తనాలు రైతులకు అందజేయనున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని దళారులు పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్ర ప్రాంతానికి చెందిన దళారులు జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్లగొండ, మునుగోడు, నియోజకవర్గాల్లో పర్యటిస్తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు. వ్యవసాయశాఖ, పోలీసు అధికారులు దాడులు చేస్తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. గతేడాది నకి లీ విత్తన విక్రయిస్తున్న 17 మంది పై సీడ్‌యాక్టు 1966 కింద కేసులు నమోదు చేశారు. జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్సు కమిటీ జిల్లాలోని 950 మంది డీలర్లపై నిఘా వేయటం, ఆకస్మిక దా డులు నిర్వహించి నకిలీ విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేయనున్నారు. డివిజన్‌స్థాయిలో ఏడీ ఏ, డీఎస్పీ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుంది. అలా గే, మండలస్థాయిలో మండల వ్యవసాయ అధికారి, ఎస్ఐతో మండల స్థాయి టాస్క్‌ఫోర్సులను ఏర్పాటు చేశారు. ఈ టాస్క్‌ఫోర్సులు వానాకాలం సీజన్ ప్రారంభమైన వెంటనే తనిఖీలు, ఆకస్మిక దాడులు నిర్వహించి నకిలీ విత్తనాల విక్రయాలకు చెక్ పెట్టనున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

సుచరిత వ్యవసాయశాఖ జిల్లా అధికారి, నల్లగొండ



జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదును తీసుకోవాలి. జిల్లాలో నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నట్టు మా దృష్టికి వస్తే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం. వానకాలం సీజన్‌కు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతాం. రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశాం

కె.అపూర్వరావు, జిల్లా ఎస్పీ



ప్రభుత్వ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలపై పటిష్ట నిఘా పెడుతున్నాం. వ్యవసాయ శాఖతో కలిసి సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. క్షేత్రస్థాయి వరకు నిరంతర నిఘా కొనసాగుతోంది. ఆంధ్రా రాష్ట్రంతోపాటు మహబూబ్‌నగర్ జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులతో తనిఖీలు నిర్వహిస్తాం. టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో రంగంలో ఉంటాయి. పాత నేరస్తులపైనా నిఘా పెట్టాం. బైండోవర్స్ కూడా చేస్తున్నాం. అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం. నకిలీ విత్తనాలను అరికట్టడమే లక్ష్యం.

రిఫరల్ యూనిట్‌లో కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలోని మహిళా ఆరోగ్య కేంద్రం రిఫరల్ యూనిట్‌ను మంగళవారం కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి తనిఖీ చేశారు. జిల్లాలోని ఆరు నియోజక వర్గ కేంద్రాల్లో మహిళా దినోత్సవం రోజున ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభించారు.ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రం లలో మహిళలకు ఎనిమిది రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫరల్ చేయనున్నారు.నియోజక వర్గాల నుండి ఎంత మంది రిఫరల్ చేశారు. తదితర వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నందున జిల్లాలో కూడా న్యూట్రిషన్ కిట్ ల పంపిణీ కార్యక్రమం కు తగిన ఏర్పాట్లు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రి స్టోర్ రూం లో న్యూట్రిషన్ కిట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వైద్య శాఖ అధికారికి సూచనలు చేశారు.గర్భిణీల్లో రక్తహీనతను నివారిస్తూ, పుట్టబోయే శిశువులు ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం ప్రస్తుతం 9 జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్ లను పంపిణీ చేయగా,మిగతా 24 జిల్లాలో కూడా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హెల్త్ డే నిర్వహించి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ డి.యం.హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం

- చట్టాన్ని ఎత్తేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర
- నేడు హైదరాబాదులో రాష్ట్ర సదస్సు
- పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం



నవతెలంగాణ - భువనగిరి

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ ఎస్. శివలింగం విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2005 ఉపాధి హామీ చట్టంలో హక్కులు, పనితో సౌకర్యం కల్పించాలని స్పష్టంగా ఉందన్నారు. కానీ ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్రలు పన్నుతుందన్నారు. నిర్వీర్యం చేయడంలో భాగంగానే పారా, తట్ట,గడ్డపారలు, నీటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ బడ్జెట్‌లో ఉపాధిహామీకి 63 వేల కోట్లకు తగ్గించిందన్నారు. సుమారుగా ఈ సంవత్సరం 21.6శాతం నిధులు కుదించిందన్నారు. పని ప్రదేశంలో ఉదయం ఏడు గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు రెండుసార్లు ఫొటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెపుతుందన్నారు. ఈ కొత్త విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యూబిక్ మీటర్ల కొలతల పేరుతో వేసిన పనికి చట్టం ప్రకారం రూ. 272 వేతనాలు చెల్లించకుండా కోత విధిస్తుందన్నారు. పని ప్రదేశంలో నీడకు టెంట్, తాగడానికి మంచినీళ్లు, మెడికల్ కిట్లు, సమ్మర్ అలవెన్స్, లోకల్ ఆటో చార్జీలను ఎత్తివేసిందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఏడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ చట్టం పరిరక్షణకోసం 25న నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాలు కల్పించకపోగా కార్మికులను పొమ్మనలేక పొగబెట్టి పోయేటట్టు చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి పని దినాలు 200కు పెంచాలని, పట్టణ ప్రజలకు ఉపాధి పనులు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రూపాయిలు రెండు పాయింటు 64 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షల చెల్లించాలన్నారు. భువనగిరి మండలంలో నాలుగు నెలల నుండి కూలీ డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీబీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె స్వరూప మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలు పాముకాటు ప్రమాదాల గురైన వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కూలి డబ్బులను సకాలంలో చెల్లించాలన్నారు. భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో బద్దుల లక్ష్మీ కూలి పని చేస్తూ వడదెబ్బతో మృతి చెందిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నం పట్ల కృష్ణ, జిల్లా కోశాధికారి మరుపాక వెంకటేష్, నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడ్ చేయండి



నవతెలంగాణ -నకిరేకల్

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ భాస్కరరావు రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని హరికృష్ణ రైస్ మిల్లును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడింగ్ చేసుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలో ధాన్యాన్ని వెనువెంటనే కాంటాలు పెట్టి రైతుల ఇబ్బందులను తొలగించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం.లో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, తహసిల్దార్లకు సహకరించాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తినట్లయితే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ లను నియమించాలని,మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి. నర్సిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బి. పిచ్చయ్య, టీడీపీ నాయకులు ఏ. సత్యనారాయణ, బీజేపీ నాయకులు పి. లింగస్వామి, ఎంఐఎం నాయకులు ఎస్.కె మోయిన్, ఆఫ్ నాయకులు రవీందర్, బీఎస్పీ నాయకులు యాదగిరి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి,ఎన్నికల డి.టి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిటోరియంకు కేటాయించిన భూమికి రక్షణ కల్పించండి



.నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 243 , 244 లలో గల భూమి విస్తీర్ణం 0-21 గుంటల భూమి 2003 సంవత్సరంలో ఆనాటి కలెక్టర్ ఆర్‌పీ సిసోడియా ప్రొసీడింగ్ నెంబర్ A3/1100/2003 తేది . 30-7-2003 ద్వారా ఆదేశాలు మండల రెవెన్యూ అధికారి లేఖ నెంబర్ B/1879/ 2003 ద్వారా ఎస్సీ కమ్యునిటీహాల్ (డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంనకు కేటాయించిన భూమికి రక్షణ కల్పించాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆడిటోరియంకు కేటాయించిన భూమికి హద్దులతో పాటు పెన్సింగ్ వేయించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో దళిత నాయకులు ఇంజమూరి వెంకటయ్య, యడవల్లి చంద్రయ్య, ఊటుకూరిసైదులు, ఉబ్బపల్లి సైదులు, ఇంజమూరి జానయ్య , ఇంజమూరి వెంకటేశ్వర్లు, ఇంజమూరి పున్నయ్య ఉన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంసీకేఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నందికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.యువత క్రీడల్లో రాణించి, ముందుకు సాగాలని క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడ మైదానం నుంచే ప్రారంభమవుతుందన్నారు. గెలుపొందిన జట్లకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి, మన్నెం రంజిత్‌యాదవ్, వెనిగండ్ల పీఏసీఎస్ ఛైర్మెన్ కేవీ.రామారావు, తిరుమలగిరిసాగర్ వైస్ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నందికొండ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమావత్ మంగ్తనాయక్, నాగశిరీష మోహన్‌నాయక్, ఆదాసు నాగరాణి విక్రమ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పుట్టూరి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, పంచకట్టు కృష్ణారెడ్డి, బుర్రి రాంరెడ్డి, యువనాయకుడు వినయ్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో మంచినీటిసౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు.మంగళవారం 9,10వ వార్డులలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు, మూడు నెలలుగా బండమీద కాలనీలో వాటర్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడతున్నామని తెలిపారు.అనేకసార్లు గ్రామసర్పంచ్‌కి, గ్రామపంచాయతీ సెక్రెటరీకి తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.ఆ వార్డులో వాటర్ సౌకర్యం లేక ప్రజలు నానాఇబ్బందులు పడతున్నారని తెలిపారు.వాటర్ కోసం అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన పరిస్థితి దాపరించిందని తెలిపారు.కనీసం బట్టలు ఉతకడానికి కూడా అరకిలోమీటర్ నుండి వాటర్‌ను తెచ్చుకుంటామని వాపోయారు.వృద్దులు పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం మినరల్‌వాటర్ కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగమణి, మరియమ్మ, కుసుమ, సుదారాణి, సరిత, పుల్లమ్మ, బేబీ, వరమ్మ, సైదమ్మ, రేణుక, చిన్న అంజమ్మ, పెద్దఅంజమ్మ, నాగమణి, పాపమ్మ, సీపీఐ(ఎం) కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, నాయకులు కాలవ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా ఉద్యోగం చేస్తున్న నాంపల్లి సత్తయ్య అనారోగ్యంతో వారం రోజుల కింద మరణించారు.మంగళవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి సత్తయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు.భవిష్యత్‌లో కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పడంతో పాటు రూ.10 వేల ఆర్థికసాయం అంద జేశారు.ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషుకుమార్, గౌర్‌కిరణ్, గంజిసంజీవ, భూతంఇందిరమ్మ పాల్గొన్నారు.



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. చిట్యాలలో ఆగిన కోమటిరెడ్డికి వీఓఏలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో పై వ్యాఖ్యలు చేశారు. కౌన్సిలర్లు గోధుమగడ్డ పద్మ, జలందర్ రెడ్డి, జమండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, రేముడాల లింగస్వామి ఇతర నేతలు ఎంపీకి స్వాగతం పలికారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని అనంతపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇక్కట్లను తొలగించాలని గ్రామస్తులు మంగళవారం మిర్యాలగూడ కోదాడ రహదారిపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 15 రోజుల నుంచి తమకు తాగునీరు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు.మిషన్ భగీరథ నీటి ప్లాంట్ మరమ్మతులకు గురైందని చెప్తున్నారని కానీ ఇప్పటివరకు బాగు చేయకపోవడంతో తమకు నీరందక ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

సీఎం కప్ పోటీలకు మంచి స్పందన

- తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో క్రీడా పోటీల పర్యవేక్షణ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రాష్ట్రంలో సీఎం కప్ పోటీలకు మంచి స్పందన వస్తోందని తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో దేశంలో ఎక్కడా లేనివిధంగా 17 వేల క్రీడా ప్రాంగణాలను నిర్మించిందని తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జిల్లా స్థాయి సీఎం కప్ -2023 పోటీలు జరుగుతున్న సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తో కలసి క్రీడా పోటీలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మైదానం లో వివిధ క్రీడా పోటీలలో తలపడుతున్న క్రీడా జట్లను పరిచయం చేసుకున్నారు.అనంతరం వాలిబాల్ తో పాటు వివిధ క్రీడలు ఆడుతున్న క్రీడాకారులు , ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో కలిసి ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ, సీఎంకప్ పోటీలలో భాగంగా రాష్ట్ర క్రీడా ప్రాంగణాలలో యువ జాతర కొనసాగుతుందని తెలిపారు.రాష్టంలో సీఎం కప్ కు అద్భుతమైన స్పందన వస్తుందని,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 617 మండల కేంద్రాలలో నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు .రాష్టం లో గడచిన 30ఏళ్ళలో అతిపెద్ద క్రీడా సంబురం ఇదేనన్నారు.ఈ నెల 22 నుండి 24 తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో లక్షన్నర మంది 15నుండి 35 ఏళ్ళ వయసు గల యువ క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.రాష్టం లో ఉన్న క్రీడ ప్రాంగణాలు అన్నీ నవతరం తో కళకళ లాడుతున్నాయన్నారు.క్రీడా ప్రాంగణాలకు యువత కేర్ టేకర్లుగా మారి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. దేశంలోనే సీఎం కెసిఆర్ ఎక్కడా లేని విధంగా 17వేల క్రీడా ప్రాంగణాలను నిర్మించడం జరిగిందని, క్రీడా ప్రాంగణాలను యువత కేర్ టెకర్లుగా మారి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు.యువత కుటుంబాలతో కలసి క్రీడా ప్రాంగణాలలో గడిపి ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని పెంపోందించుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో నిజామాబాదు కి చెందిన నిఖత్ జరిన్, అదే విధంగా ఈషా సింగ్,కొత్త గూడెం కి చెందిన క్రికెటర్ త్రిష, మొన్నటికి మొన్న చెస్ లో గ్రాండ్ మాస్టర్ గా నిలిచిన ఆదిత్య లాంటి వారు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా క్రీడాకారులకు జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాలలో ఖరీదైన 600గజాల ఇళ్ల స్థలాలు, అత్యున్నత నగదు పురస్కారాలు ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నారన్నారు .వ్యవసాయ, సాగునీటి రంగాలను దేశానికి సీఎం మోడల్ గా నిలపారని, భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రభుత్వం క్రీడలను తెలంగాణ మోడల్ గా నిలవబోతుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, జిల్లా యువజన,క్రీడల అధికారి మహమ్మద్ మక్బూల్ అహ్మద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, పిఈటిలు, కోచ్ లు పాల్గొన్నారు.

25న ఉపాధిహామీ చట్టం రక్షణపై రాష్ట్ర సదస్సు

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, మహిళా కూలీల జిల్లాకన్వీనర్ సరోజ


నవతెలంగాణ-నల్గొండరూరల్



ఉపాధి హామీ చట్టాన్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్రలను తిప్పికొడుతూ చట్టం రక్షణ కోసం ఈనెల 25 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సును అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చినారు. మంగళవారం నల్లగొండ మండల పరిధిలోని రాములబండ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లోనూ ఉపాధిహామీ చట్టానికి నిధులు తగ్గిస్తోందన్నారు. కూలీల సంఖ్య అనుగుణంగా పనులు కల్పించకుండా కొత్త జీవోలు తెస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. చట్ట రక్షణ కోసం ఈనెల 25 న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, జాతీయ కార్యవర్గ సభ్యులు టి. వెంకట్ రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. గోపాల్, ఆకునూరి మురళి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు, ఎన్ బాల మల్లేష్, ఎన్. పాల్ దివాకర్, పి. శంకర్ లాంటి అనేకమంది జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, మేధావులు హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం ఆ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం రేణుక, కార్యదర్శిగా వరికుప్పల నరసింహ, ఉపాధ్యక్షులుగా టేకుల రమణమ్మ సహాయ కార్యదరిగ్గా జిల్లపల్లి కృష్ణవేణి కోశాధికారిగా సామ మల్లమ్మ సభ్యులుగా గండి చెరువు యశోద చామకూరి సత్యమ్మ ఆవుల వెంకటమ్మ జిల్లపల్లి సరితలను ఎన్నుకున్నారు.

మండలంలో వడగండ్ల వాన

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం రాళ్లతో కూడిన వడగండ్ల వాన తీవ్రనష్టాన్ని చేకూర్చింది.పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి.కరెంటు వైర్లు తెగిపడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.గ్రామాలలో కొన్ని ఇండ్ల ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమై రూ.లక్షల్లో ఆస్తి నష్టం సంభవించింది.ప్రభుత్వం తమను గుర్తించి తక్షణమే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. మండలంలోని లెంకలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని ముత్యాలమ్మ గుడిపై వేప చెట్టు విరిగిపడడంతో గుడి పూర్తిగా ధ్వంసమైంది.తమ ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ దేవాలయం కూలిపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం


నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగాని ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వడగండ్ల వాన ప్రభావంతో మామిడి, బత్తాయి,నిమ్మ తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు రూ.లక్షల్లో నష్టం సంభవించిందని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షం కారణంగా వరి ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర చెల్లించాలని రైతుల ఆదుకోవాలని కోరారు.విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

సకల హంగులతో జూనియర్ కళాశాల

- ఎంపీపీ సూదిరెడ్డినరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సకలహంగులతో నార్కట్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల రూపు దిద్దుకుంటుందని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు నోట్ పుస్తకాలు ఉచితంగా అందించడంతోపాటు అన్ని సౌకర్యాలతో భవనం రూపు దిద్దుకుంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వీవోఏల అక్రమ అరెస్టులను ఖండించండి

- సుభాష్ విగ్రహం దగ్గర నిరసన

నవతెలంగాణ-నల్లగొండ

శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ల ముట్టడి చేస్తున్న వీవోఏ లను నిరంకుశంగా లాటి చార్జీలు అక్రమ అరెస్టులు చేయడానికి సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. మంగళవారం అక్రమ అరెస్టులు నిరసిస్తూ సీఐటీయూ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముప్పై ఏడు రోజులుగా మండల కార్యాలయం మన ముందు నిరవధిక సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తుందన్నారు. తక్షణమే వివో ఏ సంఘాల నాయకులతో చర్చలు జరిపి కనీస వేతనం 26000 ఇవ్వాలని ,వీవోఏలను షర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, యూనిఫామ్, అర్హత కలిగిన వారిని సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న హైదరాబాద్ షర్ప కార్యాలయం ముట్టడి ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు సాగర్ల యాదయ్య, సలివొజు సైదాచారి ,కత్తుల యాదయ్య, వేముల వెంకన్న, యాదగిరి రెడ్డి, శంకర్, కృష్ణయ్య ,చంద్రం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో..

వీవోఏల అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



తిప్పర్తిలో...

నల్లగొండరూరల్ :శాంతియుతంగా తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ల ముట్టడి చేస్తున్న వీవోఏలను అక్రమ అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. వీవోఏల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం మండలకేంద్రంలో మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే వీవోఏ సంఘాల నాయకులతో చర్చలు జరిపి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమళ్ళ రాములు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం స్పందించి వీవోఏల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మంత్రాల మంగమ్మ కంచర్ల జానయ్య మురళి కె. సైదులు వివోఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి లెంకల వసంత అవుట సైదులు రుమానా సామ్రాజ్యం కాసింబి నాగమ్మ సువర్ణ స్రవంతి రమణ సంధ్య రేణుక జయమ్మ వసుమతి పుష్ప విజయ పార్వతి జయమ్మ మల్లయ్య సైదులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్: వీవోలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ 36 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కనీసం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు. ఏనుగు వెంకట్ రెడ్డి,పొట్ల చెరువు నాగయ్య,ఎర్ర రవీందర్,కడగంచి నరసింహ,పాల లక్ష్మయ్య,బాకీ అందాలు,జ్యోతి,సైదులు, జడల నరసింహ,ఏదుల్లా లక్ష్మి, గుడిసె సువర్ణ,గుడిసె పద్మ, అద్దెల ఉమా,పాకాల సత్యనారాయణ, ఉయ్యాల శోభ, వడ్డె గాని విజయలక్ష్మి పాల్గొన్నారు.

మునుగోడు : వీవో ఏలు తన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా చేస్తున్న సమ్మె పై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం ఆపాలని సిఐటియు మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ వీవో ఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అర్హత కలిగిన వారిని సీసీలుగా గుర్తించాలని, సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో సిఐటియు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్ , మండల కమిటీ సభ్యులు యాసరాని శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

పాదూరు శ్రీనివాస్‌రెడ్డి మృతి జనవిజ్ఞానవేదికకు తీరనిలోటు

- సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కంచర్ల, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ కార్యదర్శి పాదూరు శ్రీనివాస్ రెడ్డి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో సోమవారం మరణించారు వారి పార్థివ దేహానీ స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి మంగళవారం సందర్శించి సంతాపం తెలియజేశారు . సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఉద్యమంలో, చదువు వెలుగులో కీలకంగా పనిచేశారు. అనేక రాష్ట్రాలు తిరిగి ఆయా రాష్ట్రాలలో ప్రజలని పట్టిపీడిస్తున్న మూఢ విశ్వాసాలు బాణామతి నరబలులు స్త్రీల పట్ల వివక్ష బాల్య వివాహాలు వీటిని వీడాలని ప్రజల్లో చైతన్యం నింపడం కోసం అనేక జాతాలు నిర్వహించారని సైన్స్ టెంపర్ డెవలప్మెంట్ చేయడం కోసం తను చేసినటువంటి కృషి ఎనలేనిదని వారన్నారు. సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కాంగ్రెస్ నల్గొండ మున్సిపల్ ఫోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్ రెడ్డి , ఎడ్ల సైదులు, వెంకటేశం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షం, కౌన్సిలర్ కయిం బేగ్, సిపిఎం నాయకులు నడపరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు

భూనిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-డిండి



భూనిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం వీరబోయినపల్లి కెనాల్‌కింద ముంపునకు గురైన 11మంది భూనిర్వాసితులకు 40 లక్షలా891రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ముంపునకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి ఎకరాకు సాగు, నీరందించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.డిండి, నక్కలగండి ప్రాజెక్టుల 5 లిఫ్టులు పూర్తయితే రాష్ట్రంలో ఎక్కువ రిజ్వాయర్లు గల నియోజకవర్గంగా అవుతుందన్నారు.నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యం అన్నారు. రైతుబంధు, రైతుబీమా దేశానికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ గోపిరాం, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతుబంధుమండల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ తిరుపతి, మాధవరం జనార్దన్‌రావు, బొడ్డుపల్లి కృష్ణ, తహసీల్దార్, ముంపుబాధితులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యురాలి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జగ్గుతండా ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన కొర్రాలక్ష్మీ(70) మూడు రోజుల కింద వడదెబ్బకు స్వస్థతకు గురైంది.స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో నల్లగొండలోని గొల్లగూడ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలు కూలి పని చేసుకుంటూ జీవనం



సాగిస్తుంది.మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి పార్టీకి తీరని లోటన్నారు.పేద కుటుంబానికి చెందిన లక్ష్మీ ఇండస్ట్రియల్ ఏరియాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని గుర్తు చేశారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసే ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలకమిటీ సభ్యులు వానరాసి సింహాద్రి, దాసర్ల, వలపట్ల వెంకన్న,రాజు, రామలింగం, తులసి, కోటమ్మ, మల్లేశ్వరి, లింగయ్య, హన్మీ,జానీ,చక్రి, జ్యోతి, స్వాతి, తులసి, శారద,రవి, లాలు, వాలు,నమో తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ దాసి శంకర్‌పై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలి

- ఆలేరు ఎమ్మెల్యే కక్షపూరిత ధోరణి నశించాలి

నవతెలంగాణ-నల్లగొండ



టీచర్స్ సంఘం నాయకుడు, జర్నలిస్ట్ దాసి శంకర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిజాన్ని నిర్భయంగా చెప్పే జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్, మాజీ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ , హై కోర్ట్ అడ్వకేట్ , మాజీ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. విప్లవ కుమార్ లు హెచ్చరించారు. మంగళవారం నల్గొండ జైల్ లో ఉన్న శంకర్ ని వారు పరామర్శించి మాట్లాడారు. ప్రస్తుత టీచర్స్, లెక్చరర్స్ సంఘం భువనగిరి జిల్లా నాయకుడు, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆలేరు మాజీ డివిజన్ కార్యదర్శి, జనం టి.వి తెలుగు సి.ఈ.ఓ శంకర్ ను ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అక్రమ ఆస్తుల గుట్టు రట్టు చేసినందుకు అక్రమంగా నిర్బంధించి నల్లగొండ జైల్లో వేశారని పేర్కొన్నారు. ఆస్తుల పెరుగుదల పై, ఇతర ప్రజాప్రతినిధుల అక్రమాలపై, వారి అడ్డగోలు ఆస్తుల సంపాధనపై నిత్యం టీవీ లో బయట పెడుతున్న జర్నలిస్ట్ జనం టీవీ శంకర్ పై కక్ష గట్టి న ఎమ్ ఎల్ ఏ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అక్రమ కేస్ లు బానాయించడం సిగ్గు చేటన్నారు. నిజాలను వెలికి తీసే జర్నలిస్టులను జర్నలిజాన్ని బతికిద్దాం అని, టీచర్స్, లెక్చరర్స్, జర్నలిస్టులు ఇలాంటి చర్యలను ఖండించాలని వారు పిలుపు నిచ్చారు. పరామర్శించిన వారిలో నల్గొండ జిల్లా నాయకుడు ప్రభాత్, డివైఎఫ్ఐ మాజీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు జంజిరాల సైదులు, జిల్లా మాజీ కార్యదర్శి కోట్ల అశోక్ రెడ్డి, నాయకులు మధు, ఐద్వా నాయకురాలు ఉమ, విజయ, కుటుంబ సభ్యులు, లాయర్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ యశోదమ్మ మృతి

నవతెలంగాణ- నకిరేకల్

శాలిగౌరారం మండల మొట్టమొదటి మండల పరిషత్ అధ్యక్షురాలు తీపి రెడ్డి యశోదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం శాలిగౌరారం మండల కేంద్ర సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం యశోదమ్మ కృషి చేశారని పేర్కొన్నారు. మండలంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం కామ్రేడ్ సీతారామరెడ్డి యశోదమ్మ చేసిన సేవలు మరువలేమని ఈ సందర్భంగా కొనియాడారు. వారి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు డెంకల లింగయ్య,మక్కా బుచ్చి రాములు, సిరివంగి అంజి, నూనె గట్టయ్య, సిరిపంగి రాములు, బట్ట రామచంద్రు, దేవచిత్తం, కల్లూరి అంజయ్య, భూపతి నరేష్, వీరయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ బదిలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి నేరేడుచర్ల మున్సిపాలిటీకి బదిలీఅయ్యారు.అక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లు హుజూర్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా నియామకం అయ్యారు.ఈ మేరకు కలెక్టర్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

నవతెలంగాణ ఎఫెక్ట్
చెత్తను తొలగింపజేసిన అధికారులు

నవతెలంగాణ-చివ్వెంల



'స్వాగతం పలుకుతున్న చెత్తకుప్పలు'అని శీర్షికన మంగళవారం నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో మంగళవారం అధికారులు స్పందించారు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామాన్ని ఎంపీఓ గోపి సందర్శించి చెత్తకుప్పలను పరిశీలించారు.గ్రామపంచాయతీ సిబ్బందితో చెత్తకుప్పలను తొలగింపజేశారు.



కిట్స్ కళాశాల నిర్వహణపై సమగ్ర విచారణ చేయాలి

• జేఏసీ రాష్ట్ర చైర్మెన్ బట్టు శ్రీహరి

నవతెలంగాణ-కోదాడరూరల్

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణపై సమగ్ర విచారణ చేయాలని జేఏసీ రాష్ట్ర చైర్మెన్ బట్టు శ్రీహరి డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కొన్నేండ్లుగా కిట్స్ ఇంజనీరింగ్ యాజమాన్యం చేస్తున్న అక్రమాలపై అనేక ఫిర్యాదులు జేఎన్టీయూ హైదరాబాద్ వారికి చేసినప్పటికీ అధికారులకు నజరానాలు సమర్పిస్తూ చర్యలు తీసుకోవట్లేదన్నారు.బ్యాంక్ రికార్డుల ప్రకారం ఆదాయం ఎంతో ఉండగా కళాశాల వారు సమర్పిస్తున్న ఐటి రిటర్న్‌లలో అది కనిపించడం లేదన్నారు.విద్యార్థుల స్కాలర్‌షిప్ విషయంలో కూడా అనేక అవకతవకలు జరిగాయన్నారు.కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తూము నవీన్‌యాదవ్, టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రిప్రశాంత్, సేవాలాల్ విద్యార్థి విభాగం నరేందర్‌నాయక్, టీజీవీపీ ఓయూ అధ్యక్షులు తాడెం రాజేష్, టీజీవీబీ రాష్ట్ర కార్యదర్శులు నాగయ్యగౌడ్, రత్నావత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు ట్రైసైకిల్ పంపిణీ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం మంగళవారం 6వికలాంగులుకు ట్రై సైకిళ్ల పంపిణీ చేసింది.హెచ్ఆర్ డీజీఎం హరిదాస్,పీఎం తూడి వెంకటరెడ్డి,వి.సుబ్రహ్మణ్యం,హెచ్ఆర్ వి.వెంటరెడ్డి,ఏఎస్ఓ కొండల్, సమాచారం హక్కు సాధన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి మీసాల మధుబాబు,వికలాంగుల జిల్లా అధ్యక్షులు ఏసుమాల రాములు, సతీష్‌రెడ్డి,మామిడి తిరుపతయ్య వెంకటేశ్వర్లు, మీసాలఉపేందర్, ఎర్రమళ్ళ కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-నాగారం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన చెవిటి వెంకన్నయాదవ్‌ను ఆ పార్టీ మండలఅధ్యక్షులు తుడుసు లింగయ్యయాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చెవిటి వెంకన్న ఆధ్వర్యంలో కలిసిమెలిసిగా పనిచేసి జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలను గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, పందిశ్రీనివాస్, జాజుల వీరయ్య, కమటంశ్రీనివాస్, మామిడినాగయ్య,మల్లెపాకరవి,పొదిలవెంకన్న, పాల్గొన్నారు.



వార్డుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మెన్ రజినిరాజశేఖర్ అధ్యక్షతన మంగళవారం ఆరో వార్డు, ఏడో వార్డులలో పారిశుధ్య పనులు ఆరో వార్డు కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత,ఏడో వార్డు కౌన్సిలర్ కేసిడి సరళరెడ్డి, కమిషనర్ డి.శ్రీను తిరుగుతూ పారిశుధ్య పనులు గుర్తించి పరిశీలించారు.అదేవిధంగా మురికికాలువలు శుభ్రం చేయించారు.కంపచెట్లు తొలగించడం, కాలువల మీద స్లాబులు లేనిచో వెంటనే పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కళాకారుడు భాస్కర్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణవాసి, సీనియర్ కళాకారుడు తుమ్మ కొమ్ము విజయభాస్కర్ అకాల మరణం చెందడం పట్ల కళాకారుల సంఘం నాయకులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ, కారింగుల వెంకటేశ్వర్లు, ప్రసాద్ మంగళవారం సంతాపం తెలిపారు.ఆయన మృతి కళారంగానికి రంగానికి తీరని లోటన్నారు.ప్రస్తుతం ఆయన చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో లాలు,ఇట్టిమల్లసందీప్, బాలబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

సీఎం కప్ -2023 క్రీడల్లో భాగంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ మంగళవారం మండలం నుండి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు తన స్వంత ఖర్చులతో దుస్తులను పంపిణీ చేశారు.

మల్లుస్వరాజ్యం స్మారక భవనం నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న మల్లు స్వరాజ్యం స్మారక భవన నిర్మాణ పనులను మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే స్వరాజ్యం పేరున భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలుకేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరుతో కోత విధించడం సరికాదన్నారు.లారీల కొరతను తీర్చాలని, ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు.తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు ధాన్యం బిల్లులను కూడా వెంట వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



చెరుకు ఏకలక్ష్మి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఎస్.అబ్బులు, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం యావత్ ప్రపంచానికి జ్ఞానచిహ్నం

• ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటితరానికి ఆదర్శప్రాయమని,ఆయన విగ్రహం యావత్ ప్రపంచానికే జ్ఞాన చిహ్నమని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని బండరామారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు.న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహానాయకుడని కొనియాడారు.అంబేద్కర్‌స్ఫూర్తిని దశదిశలా చాటిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీడీపీ తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకారపు రమేష్,వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచ్ ఉప్పునూతల ప్రణీతజేసీరెడ్డి,ఎంపీటీసీ మడ్డిలక్ష్మీ, సర్పంచులఫోరంమండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉపసర్పంచ్ పులుసు ఇందిరాఉప్పలయ్య, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు ఆకారపు సైదులు, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ఆకారపుసైదులు, గడ్డంఉప్పలయ్య, బండరామారం వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

• వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల



ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని జగన్నాథపురం,గణపవరం గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి మాట్లాడారు.వేసవి కాలంలో మండే ఎండలో చెమటోడ్చి పని చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో బాధాకరమన్నారు.వేతనాలందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.చట్టం ప్రకారం వారం రోజులకు వేతనాలు చెల్లించాలని ఉన్న జగన్నాథపురం గ్రామంలో మూడు నెలలు గడుస్తున్నా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఉపాధిచట్టంలో మంచినీరు,టెంట్, పార,గడ్డపార వంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు.ఎండాకాలం ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎక్కువ గంటలు పని చేయించడంతో కూలీలు అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గతేడాది చేసిన పనికి కూడా డబ్బులు అందలేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, మండల నాయకులు వెంపటి పరశురాములు న లమాద కృష్ణయ్య, బొల్లం బిక్షం, పాల్గొన్నారు.

యూపీపీఎస్సీలో హుజూర్‌నగర్ వాసి ఉమాహారతికి మూడో ర్యాంకు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మంగళవారం వెల్లడించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటారు.హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్‌కు చెందిన ఉమాహారతి మూడో ర్యాంకు సాధించారు.తండ్రి వెంకటేశ్వర్లు నారాయణపేట ఎస్పీగా పనిచేస్తున్నారు.తాత సైదులు ఉపాధ్యాయులుగా పని చేశారు.

సబ్‌సెంటర్ల నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మిగిలివున్న సబ్ సెంటర్ల నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఇంజనీరింగ్, వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి



తన్నీరు హరీష్‌రావు,రాష్ట్ర స్థాయి వైద్య శాఖ ఉన్నత అధికారులతో కలిసి కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ ఆదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్‌తో కలిసి మాట్లాడారు.కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కోసం జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు.న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని, గర్భిణి స్త్రీలు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా కార్యక్రమాన్ని జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే సబ్ సెంటర్ల నిర్మాణాల్లో భూసమస్యలు, ఇతర కారణాలు ఉన్న ఐదు మండలంలో తహసీల్దార్లు సత్వర చర్యలు తీసుకొవాలని ఆదేశించారు.కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసిన వైద్యులకు జీతాలు వెంటనే అందించాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ నిర్మాణపనులకు త్వరితగతిన షార్ట్ టెండర్ పిలిచి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వీరారెడ్డి విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

• సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్



ఈనెల 25న చింతలపాలెం మండలంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాటయోధులు ఉస్తేలా వీరారెడ్డి విగ్రహావిష్కరణ, అనంతరం నిర్వహించనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం భూపేష్‌భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.పేదరైతు కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సాయుధ పోరాటం నుండి మరణించేంతవరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా ప్రతినిధిగా, కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకుడిగా సేవలందించారన్నారు.ఈ ప్రాంత రైతులకు, పేద ప్రజలకు అండగా ఉంటూ వందల ఎకరాలను పంచిపెట్టి ఆ ప్రాంతం అభివృద్ధి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హుజూర్‌నగర్ఎమ్మెల్యే సైదిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగానిప్రభాకర్, గన్నచంద్రశేఖర్ హాజరుకానున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు మేకల శ్రీనివాస్,మండవ వెంకటేశ్వర్లు,బత్తినేని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అఖిలపక్ష మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశానుసారం బుధవారం తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న దళితబంధు అక్రమాలపై,దళిత యువకులపై దాడులను ఖండిస్తూ బుధవారం తిరుమలగిరి క్రాస్‌రోడ్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ ,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య హాజరవుతారన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఉదయం 11 గంటలలోపు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలకేంద్రం నుండి వెంకేపెల్లి వరకు ఎంఆర్ఆర్ నిధులు రూ.3.48 కోట్ల వ్యయంతో, సీఆర్ఆర్ నిధులు రూ.3కోట్లతో మండలకేంద్రం నుండి లింగంపల్లి అడ్డరోడ్డు వరకు నిర్మాణం చేసే బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతపాలకుల పాలనలో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రతి రోడ్డు కూడా జాతీయ రహదారిని తలపించే విధంగా పునర్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టిన విధంగానే ప్రతి గ్రామానికి బీటీ,తారు రోడ్డు నిర్మాణం చేపడ్తామన్నారు.అంతకుముందు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న,తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో ఇందిర, ఎంపీటీసీ వన్నాల రమా మల్లారెడ్డి, సర్పంచులు కొంపల్లి రాంరెడ్డి,చూడి లింగారెడ్డి, మరాఠి రామస్వామి, గోరుగంటి ఉషా రామ కృష్ణారావు,ఎంపీటీసీలు గాడిదల రజిత లింగరాజు, ఏర్పుల నరేశ్, నాయకులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నమల్లయ్య, ప్రధానకార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్,మండల అధికార ప్రతినిధి విద్యాసాగర్, బాణాల సత్యనారాయణరెడ్డి, పులుసు లింగమల్లయ్య, తాడూరి సైదులుగౌడ్ పాల్గొన్నారు.



ప్రజారోగ్యం కోసమే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

• మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని 48 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి, డ్రెయినేజీలలోని చెత్తను, వ్యర్థపదార్థాలను తొలగిస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తెలిపారు.మంగళవారం స్థానిక 46వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.మున్సిపాలిటీలో పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రజారోగ్యం కోసం నిరంతరం వివిధ కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. డ్రయినేజీలలో తడిచెత్తను వేయడం వలన దోమలు పెరుగుతాయని, కాబట్టి తడిచెత్తను మున్సిపాలిటీ ట్రాక్టరుకు అందించాలని కోరారు.పొడి చెత్త అనగా పాత పుస్తకాలు, పాత ఇనుము, చెప్పులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఆర్.ఆర్.ఆర్ కేంద్రాలలో కిలో రూ.5 అమ్మి నగదు పొందవచ్చన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు కట్కూరి కార్తీక్‌రెడ్డి, బైరు శైలేందర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణను శాలువాలతో ఘనంగా సన్మానించారు.మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి,శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎస్ఐ జనార్దన్, ట్రైనీ ఎస్ఐ సతీష్, వార్డు జవాను కొండేటి వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న చిన్నారి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణానికి చెందిన చింతల శ్రీకాంత్, వేన దంపతుల కుమార్తె చింతల భవిష్య బ్రహ్మణి పుట్టినరోజును పట్టణంలో సహృదయ వృద్ధాశ్రమంలో మంగళవారం జరుపుకున్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు.వృద్ధులకు పండ్లతో పాటు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సావిత్రమ్మ మాట్లాడుతూ తన కుమార్తె పుట్టినరోజు వేడుకలను వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకుంటూ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమవృద్ధులు, యుగంధర్, శివ పాల్గొన్నారు.



అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్యకేంద్రంలో మంగళవారం నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.విమర్శలు చేసేవారు వారి స్థాయికి తగిన విమర్శలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, వైద్యాధికారి స్రవంతి, లింగమూర్తి, అనంతారం సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ జూలకంటివెంకటరెడ్డి, ఊరుకొండ జానకమ్మ, హెచ్ఈఓ చంద్రశేఖర్, నర్సింహ, సూపర్‌వైజరు శ్రీలక్ష్మి యూడీసీ రోహిణి, స్టాఫ్‌నర్స్ సుజాత, ఏఎన్ఎం వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలి

నవతెలంగాణ-అనంతగిరి

రానున్న వానాకాలం సీజన్‌లో ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూములలో ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలని వ్యవసాయ జర్నలిస్టు, రైతు నేస్తం పురస్కారం గ్రహీత మొలుగూరి గోపయ్య (గోపి) అన్నారు.మంగళవారం ఖానాపురం, వెంకట్రాంపురం, వాయిల సింగారం, వసంతపురం, తెల్లబండతండా,త్రిపురవరం, అనంతగిరి తదితర గ్రామాలలో స్వచ్ఛందంగా ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్యయాత్ర నిర్వహించి మాట్లాడారు.ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవాలన్నారు.ఇప్పటి నుండే వేపగింజలను సేకరించి నిల్వచేసుకుని ఘనజీవామృతం, జీవామృతం తయారు చేసుకోవాలని సూచించారు.సహజ సిద్ధపద్ధతుల ద్వారా భూసారం పెంచే అంశాలు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామాలలో రోజురోజుకు షుగర్,బీపీ,టీబీ, కిడ్నీలు పాడవడం, గుండెజబ్బులు, క్యాన్సర్ లాంటి భయంకరమైన వ్యాధులు సోకుతున్నాయన్నారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని, వారి కుటుంబాలను కంటికి రెప్పలా ఎల్లప్పుడూ కాపాడుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక సైదులు కొన్ని రోజుల కింద ప్రమాదవశాత్తు మృతి చెందాడు.మృతుడు బీఆర్ఎస్‌లో క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండడంతో పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును తిరుమలగిరిలోని ఎమ్మెల్యే తన నివాసంలో మంగళవారం కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి పార్టీ కార్యకర్త ఎవరైనా ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే బీఆర్ఎస్ సభ్యుల కుటుంబాలను ఆదుకునేందుకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఏర్పాటు చేయడంతో వారి కుటుంబాలకు కొంత ఆర్థిక ఆసరా లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడినల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు, బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గబాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, ఎస్సీసెల్ అధ్యక్షులు గడ్డం సోమేష్,మల్లెపాక ముత్తయ్య, బాధితుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులరైజేషన్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన జేబీఎస్‌లు

నాగారం :పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తున్నట్లు సీఎం ప్రకటనపై మండల పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మంగళవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ ,భవాని,సంతోష్, వెంకటేశ్, సతీష్, వీరేందర్, జింద గిరి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం287వ రోజుకు చేరుకుంది. దీక్షకి బింగి లక్ష్మిపతి, ఇంజనరేశ్, గంధమల్ల వెంకటేశం, చల్లురిచిన్నపోచయ్య , కలకుట్ల కొమురయ్య, కటకంశివ, బల్లనరహరి, కటకంప్రశాంత్, కటకంగణేష్ ,శ్యామలాభాస్కర్, గణపురం నర్సింహులు కుందనపల్లి రాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడియే రేణుక పెంటయ్య గౌడ్ , ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బండసోమారంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం బండసోవారం గ్రామంలో జరిగే రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణ మహోత్సవం, దుర్గమ్మ పండగ కార్యక్రమాలలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్,జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, ఎంపిటిసి కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్,చందుపట్ల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాటికి జంగయ్య యాదవ్, నాయకులు అబ్బగాని వెంకట్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్,బూర్గు లక్ష్మారెడ్డి దంతూరి ఇస్తారి,నల్లమాస అశోక్,నల్లమాస కాటంరాజు గౌడ్, సుర్వంగ పాండుపాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అపన్నహస్తం 108

- జిల్లా వ్యాప్తంగా వైద్య సేవలు అందిస్తున్న 30 మంది పైలట్లు
- 26న అంతర్జాతీయ పైలెట్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

రోడ్డుమీద ప్రమాదం జరిగితే 'మనకెందుకులే అని చాలామంది గతంలో వదిలేసేవారు. గతంలో వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన 108 రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ అపర సంజీవనిగా సేవలందిస్తుంది. రోడ్డుమీద ప్రమాదం జరిగితే ఎవరైనా సరే వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో చాలామందిని రక్షించగలుగుతున్నారు. 24 గంటలలో రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎక్కడ ప్రమాదం జరిగిన అనునిత్యం అనుక్షణం గుర్తు వచ్చే ఆపదలో ఆదుకునే అపన్న హస్తం 108, 108 లో పనిచేసే పైలెట్లు ఏ నిమిషంలో ఫోన్ వచ్చిన వెంటనే క్షణంలో ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను తరలించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తూ 108 వాహనాన్ని సమయస్ఫూర్తితో నడిపితే వారి యొక్క విలువైన కారణాలను కాపాడడంలో ముందుంటున్నారు. జిల్లావ్యాప్తంగా 8 వాహనాలు ఉండగా, 30 మంది 108 పైలెట్లు పనిచేస్తున్నారు.

క్షతగాత్రుల విలువైన ప్రాణాలను కాపాడటమే మా లక్ష్యం

జిల్లా ఇన్‌చార్జి కోఆర్డినేటర్ మండల శ్రీనివాస్



ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రుల ప్రాణాలను రక్షించడానికి రాత్రి పగలు లేకుండా 108 ద్వారా ప్రజాసేవ చేస్తున్నాం. ప్రజల ప్రాణాలను రక్షించడం కంటే ఉన్నతమైన సేవ మరొకటి లేదు. 108 లో పనిచేసినందుకు గర్వంగా ఉంది.

చోరీల పట్ల అప్రమత్తంగా ఉండండి

- డీసీపీ రాజేష్ చంద్ర



నవతెలంగాణ-భువనగిరిరూరల్

దొంగతనాలు జరుగుతున్నందున వేసవి సెలవుల్లో ఊళ్లోకి వెళ్లేవాళ్లు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ రాజేష్‌చంద్ర అన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో జమ చేయాలని తెలిపారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఊళ్లోకి వెళ్లేవారు ఇరుగు పొరుగు వాళ్లను రాత్రిళ్లు ఇంట్లో నిద్రించమని చెప్పాలన్నారు. కుదరని పక్షంలో మంచి పటిష్టమైన తాళాలను వేసి అది కనిపించకుండా దానిపైన కర్టెన్ వేసి పక్కవారిని అటుగా గమనిస్తూ ఉండాలన్నారు. ఇండ్లకు సీసీటీవీ కెమెరాలు అమర్చడం వల్ల దొంగలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఊరికి వెళ్లేవారు ఆరు బయట లైట్ వేసి వెళ్తే మంచిదన్నారు. వేసవి సమయాల్లో ఆరుబయట నిద్రించేవారు తమ వద్ద ఉన్న బంగారు ఆభరణాలు ఇంట్లోని బీరువాల్లో పెట్టి తాళం వేసి ఇండ్లకు తాళం వెయ్యాలన్నారు. చాల రోజులు ఊళ్లోకి వెళ్లేవారు తమ సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

కొలతలతో సంబంధం లేకుండా కూలి ఇవ్వాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

ఉపాధిహామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన రోజు కూలి రూ. 272 ఇవ్వాలనివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు కూలి రూ.100 కూలీలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 రావడంలేదన్నారు. గతంలో ఉన్న మంచినీళ్ల బిల్లు, గడ్డపార పదును కోసం ఇచ్చే డబ్బులు, టెంట్, మెడికల్ కిట్టు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏడాదికి 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజు కనీస కూలి రూ.600ఇవ్వాలని కోరారు. ఈనెల 25న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ చట్ట పరిరక్షణ రాష్ట్ర సదస్సులో ' పేదలు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి , ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు అందెల జ్యోతి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, ఉపాధి హామీ సీనియర్ మేటు కొమ్మన కవిత, కార్మికులు పైళ్ల కలమ్మ, బందెల బాలమని, పంజర్ల లక్ష్మమ్మ కొమ్మన సుజాత, నడికుడి మంజుల, సుక్క మౌనిక, పర్వతం పార్వతి , గ్యార లక్ష్మమ్మ, పర్వతం గెలవమ్మా గ్యార పోచమ్మ, కొంతం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని తుక్కాపురం గ్రామంలోని చేస్తున్న అంతర్గత బీటీ రోడ్డు పనులను మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్,చందుపట్ల మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బల్గురి మధుసూదన్ రెడ్డి,స్థానిక సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ రాసాల మల్లేశం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు అబ్బగాని వెంకట్ గౌడ్,ర్యాకల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మండలంలోని వీరవెల్లి గ్రామంలో షేక్ మౌలానా (63) అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి మంగళవారం చందుపట్ల బ్యాంకు తరపున మందడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లా రెడ్డి , సంఘము డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య , చింతల వెంకట్ రెడ్డి , నల్ల లక్ష్మీశంకరయ్య , సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా , గాజరాజు సత్తయ్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్షను వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ- బీబీనగర్

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి యాదగిరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆశాలు సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా కాలంలో కారోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. ఇందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును ప్రకటించిందని గుర్తు చేశారు. ఆశా వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామని ఉత్తీర్ణత సాధిస్తానే సర్టిఫికెట్ ఇస్తామని ఫెయిల్ అయితే విధులను తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదన్నారు, ఆశాలకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జూన్ 5న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ధర్నా , 12న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఆశా యూనియన్ మండల అధ్యక్షురాలు ఉడుత భవాని, మండల ప్రధాన కార్యదర్శి బెజవాడ ఉప్పలమ్మ, ప్రజాసంఘాల నాయకులు సత్యనారాయణ, మేకల గంగా లక్ష్మి, నాయకులు గ్యార సురేష్, సుజాత, అనురాధ, అనిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు..

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతాలు చెల్లించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరాజు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి స్వామి



నవతెలంగాణ- వలిగొండరూరల్

ఉపాధిహామీ కూలీలకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళశారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రోజు కూలి రూ.272 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ఎండాకాలంలో ఎంత పని చేసినా నిర్ణయించిన డబ్బులు పడటం లేదన్నారు. పనిచేసిన డబ్బులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని పే స్లిప్‌లు ఇవ్వాలని, 30శాతం సమ్మర్ అలవెన్స్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు సుక్క స్వామి, కందుల అంజయ్య, అంబటి శంకరయ్య, చెవ్వ నరసింహ,గాడిపల్లి మల్లయ్య,కందుల పార్వతమ్మ,గాడిపల్లి లచ్చయ్య,అంబటి సిరికొండ సత్తమ్మ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేసీఆర్‌దే

- 5 నుండి రెండో విడత గొర్రెల పంపిణీ
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ -రామన్నపేట

దేశంలో కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 5 నుండి రెండో విడత గొర్రెల యూనిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని కులాలకు, కుల వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం చేయుతనిస్తుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కుల వృత్తులను ప్రోత్సహించాలని గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు కేవలం కేసీఆర్ తోనే సాధ్యమైందని కొనియాడారు. దేశంలోనే అత్యధిక గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. దీనిద్వారానే రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి భారీగా పెరిగిందని, మాంసం ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం ఐదో స్థానంలో నిలిచిందనితెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, నిదాన్ పల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, ఎన్నారం సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, మామిళ్ళ అశోక్, కొండూరు శంకర్, రామ్ శివకుమార్, ఆవుల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నీల లింగయ్య మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి

మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నీల లింగయ్య భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ ఒక నిబద్ధత కలిగిన మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆయన మరణం లక్ష్మాపురం గ్రామ పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈ సందర్భంగా ఆయన అన్నారు. లింగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కలిగించారు. పార్టీ అండగా ఉంటుందని ఎలాంటి ఆందోళన గురి కావద్దని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు పున్న జగన్మోహన్, బత్తుల శంకరయ్య, కన్నెబోయిన బలరాం, వెంకటేశం, పులిపలుపుల మల్లేశం, ఆవుల శ్రీధర్, తదితరులున్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణకేంద్రంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వినర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి గజమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్‌రెడ్డి ,కేతరాజుఅచ్చయ్య, బత్తుల శ్రీహరి, పన్నాల రాజిరెడ్డి, విజయ్, బిక్షంగౌడ్, పందుల రాజేశ్‌గౌడ్, పల్చం శ్రీను, ఉదరి శ్యామ్, మాదాని గోపాల్, జాల శ్రీకాంత్, నాగరాజు, సురేశ్, రాజశేఖర్, డి.కృష్ణ, ఎం.నర్సింహ, రాజయ్య, సత్యం, భార్గవ్, రాంబాబు, బాలరాజు, నవీన్, వెంకటేశం, యాస నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి 60వ జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు, పేద రోగులకు, వయోవృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ ,కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, ఈరపాక నరసింహ, పడిగల రేణుక, సలావుద్దీన్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు, జిల్లా సేవాదళ్ చీఫ్ పిట్టల బాలరాజ్, దేవరకొండ నరసింహ చారి, గుర్రాల శీను, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి మధు, గోపె బాబు, గ్యాస్ చిన్న, పడిగల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

భువనగిరి యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ చల్లగురుగుల రఘు బాబు ఆధ్వర్యంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని 24 వ వార్డు నందు ఘనంగా నిర్వహించారు. వార్డు ప్రజలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాగిరి శంకర్, మాటూరు శ్రీధర్, మహబూబ్ షరీఫ్, నాకోటి రాజేందర్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షునిగా వెంకటేశ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన జూకంటి వెంకటేష్‌ను మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులుగా నియమిస్తూ మంగళవారం గొంగిడి నిలయంలోరాష్ట్ర టేస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, మహేంద్ర యువసేన వ్యవస్థాపకులు తాళ్లపల్లి నాగరాజు నియామక పత్రం అందజేశారు. అనంతరం వారికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , మోరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, భింగి గణేష్,జూకంటి అనిల్, అంజన్ కుమార్, ఫాయాజ్,దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మడిగలను నిర్మించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీలో ఇటీవల కూల్చివేసిన మడిగల స్థానంలో, నూతనంగా మడిగలను నిర్మించాలని కాంగ్రెస్ నాయకులు సముద్రాల సత్యం మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మడిగలు నిర్మించడం ఎ. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మడిగల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి హర్షిస్తూ ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బిరు మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి , మండల పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షుడు శ్రీనివాస్ , టిపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరే రాజు , కొండపురం అనిల్ , నక్కరకంటి మహేందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు మహేందర్, రాహుల్ రెడ్డి ,మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి ,ఇందిరా ,స్వప్న ,మీనా, కనకరాజు, సర్వర్ నాయక్ ,తిరుమల చారి ,శ్రీలత పాల్గొన్నారు.



తాజ్‌పూర్‌లో కంటి వెలుగు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందత్వ నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ రమ దేవి, క్యాంపు కోఆర్డినేటర్ సురేష్ కుమార్ , సెక్రటరీ వెంకట్ వసుద,రమ, శోభ,లింగలక్ష్మి,కల్పన,విజయ,అరుణవార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు అన్నారు. మంగళవారం మండలంలోని కంది గడ్డ తండా ఉపాధికూలీలతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన సుందరయ్య భవన్‌లో నిర్వహిస్తున్న ఉపాధి చట్టం రక్షణ కోసం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కోరారు. రెండు ఫొటోల విధానాన్ని రద్దు చేయాలని, పనిచేసే చోట మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు కేతావత్ లక్ష్మి ,నాయకులు రంజిత్, రాములు, సుగుణ ,రఘుపతి, శారద తదితరులు పాల్గొన్నారు.



మురుగు కాల్వల పనులు ప్రారంభం

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో అభివృద్ధి పనులలో భాగంగా కటిక వెంకటేష్ ఇంటి నుండి ఎలగందుల కూమర్ ఇంటి వరకు అంతర్గత మురుగు కాలువల నిర్మాణం పనులను మంగళవారం సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ , బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, వార్డ్ మెంబర్ బొమ్మ నరేష్, ఎలగందుల వెంకటేష్,కలకుంట్ల కొమురయ్య, చెన్న నర్సింగారావు చెన్న శ్రీనివాస ఎలగందుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

25న హజ్‌యాత్రికులకు వైద్య వ్యాక్సినేషన్ క్యాంపు ఏర్పాటు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

హజ్‌యాత్రకు వెళ్లేవారికి ఈ నెల 25 జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారని ,హజ్ యాత్రకు వెళ్లే హాజీ ఆధ్యాత్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా కే.మల్లికార్జున రావు అన్నారు. మంగళవారం హజ్ కమిటీ సమావేశంజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ హజ్ కమిటీ సమావేశం కమిటీ సభ్యులైన జిల్లా ఆసుపత్రులకుసమన్వయకర్త అధికారి డా యం యస్ చిన్న నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.పరిపూర్ణ చారి, జిల్లా హజ్ కమిటీ సభ్యులు హాబీ బుర్రహేమాన్ చిస్తీ, సయ్యద్ నబి ఘోరి సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 23 మంది హజ్ యాత్రకు వెళ్ళే గుర్తించినట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో హెల్త్ ఎంప్లాయిస్ పబ్లిక్ యూనియన్ జిల్లా యాదాద్రి భువనగిరి అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారూఖిలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు కుంభం



నవతెలంగాణ- వలిగొండరూరల్

మండల పరిధిలోని ఎదుల్లగూడెం పీఏసీఎస్ సెంటర్లో మంగళవారం డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం వచ్చి 45 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలలో ఇప్పటికీ 40 శాతం పూర్తి కాకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు వేగవంతం చేయాలని, తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది గురి చేయొద్దన్నారు. తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. నేడు నిర్వహించే కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, ప్రొత్నక్ ప్రమోద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి, గరిసె రవి, ఉలిపే మల్లేశం, ఎల్లంల జంగయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, పాలకూర్ల వెంకటేశం, కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

నూతన భవనంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయం

నవతెలంగాణ - భువనగిరి

ప్రజలకు సౌకర్యార్థం గా భువనగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం పాత మున్సిపల్ కార్యాలయ కాంప్లెక్స్ భవనంలోకి తరలించబడినది. పాత సబ్ రిజిస్టర్ కార్యాలయము ఇబ్బందులు ఉండడమే కాకుండా వాహనాలు నిలుపుటకు ఇబ్బందిగా ఉండేది. దీంతో అధికారులు పాత మున్సిపల్ భవనంలోకి మార్చారు. స్థానిక ఇండోర్ స్టేడియం వద్ద నూతన కార్యాలయానికి శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాకపోవడం విచారకరం.

మెరుగైన సౌకర్యాలు: సబ్ రిజిస్టార్ శ్రీనివాస్

గత కార్యాలయం కంటే పాత మున్సిపల్ కార్యాలయ భవనంలో ఉన్న కాంప్లెక్స్ భవనము సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉందని తెలిపారు. వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందని, వాహనాలు పార్కింగ్ చేయుటకు స్థలం ఉందని తెలిపారు. సోమవారం జిల్లా రిజిస్టార్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ప్రశ్నించే వారిపై దాడులు చేయడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఇసుక దందా ద్వారా రూ.వేల కోట్ల ఆస్తులు అడ్డగోలుగా సంపాదించడంతోపాటు ప్రశ్నించే నాయకులు మీద దాడులు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు.అడ్వకేట్ పర్రేపాటి యుగంధర్ పై ఎమ్మెల్యే దాడి చేయించడాన్ని ఆరోపిస్తూ అందుకు నిరసనగా మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సూర్యాపేట- దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిర్వహించిన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జటంగి గణేష్, పాల్వాయి సూరయ్య,పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకేసీఆర్,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, అందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయాలని ఆదేశించడం పట్ల వారు హర్షం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులసంఘం మండల అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, కార్యదర్శి సతీష్, సభ్యులు సోమయ్య, శివ, లావణ్య, మునీర్, జాని,రాజేష్ , విజయ్ ,కృష్ణ వేణు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల :రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించే పక్రియను చేపట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సీఎం చిత్రపటానికి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్‌కుమారిబాబునాయక్, సర్పంచులఫోరం మండలఅధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీ, ఎంపీఓగోపి, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండలఅధ్యక్షుడు కొప్పుల బక్కయ్య , పంచాయతీ కార్యదర్శులు మధు, సైదులు, అరవింద్, నారాయణ, నరేష్, అశోక్, సంతోష్,రజిని, గ్రీష్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

మద్దిగూడ :జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు షాకీర్, లక్ష్మి, వెంకన్న, లింగస్వామి మౌనిక, బాబు, ఉమాదేవి, పద్మ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషుకుమార్ కార్యాలయం సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు.సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ బాబా, హనుమంతు, ప్రసన్న కుమార్, సంధ్య, మంజుల, అశోక్, భరత్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్యఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌పై ప్రతిపక్ష పార్టీలు చేసిన అసత్య ఆరోపణలను మానుకోవాలని మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య అన్నారు.మంగళవారం మండలపరిధిలోని వెంపటి గ్రామంలో గ్రామ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒకప్పుడు బీడు పడ్డ భూములను గోదావరి జలాలను ఈ నియోజకవర్గానికి తీసుకువచ్చి పచ్చని మాగాణీగా చేసిన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌పై ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు.ఎవరెన్ని ఆరోపణలు చేసినా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యేను మూడోసారి హ్యాట్రిక్ విజయంతో గెలిపించుకుంటామన్నారు.ఈ సమావేశంలో వార్డు సభ్యులు పుల్లూరి అభిలమ్మవీరస్వామి, తొప్పెట్లమల్లమ్మసుధాకర్, కొండగడుపుల ఎల్లయ్య, పుల్లూరి పరుశరామ్, పుల్లూరి అంబేద్కర్, జాజుగల్లు అంబేద్కర్,పుల్లూరి జగదీశ్, తొప్పెట్ల నాగయ్య, చిటుపాక కమలాకర్, కొండగడుపుల నాగయ్య జాజూగల్ల అశోక్, మాచర్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

యుగంధర్‌పై ఎమ్మెల్యే దాడి చేయించడం అమానుషం

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ దళితుడన్న సంగతి మరిచి దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతూ, అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు చేయించడం అమానుషమని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు.ఎమ్మెల్యే అనుచరుల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రయివేట్‌హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అడ్వకేట్ యుగంధర్‌ను మంగళవారం పరామర్శించి మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధి మరిచి అధికార దుర్వినియోగంతో స్వలాభం కోసం అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపించారు.గడిచిన 9 ఏండ్లలో కనీసం ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కూడా పంపిణీ చేయని ఏకైక నియోజకవర్గం తుంగతుర్తి ఒక్కటేనన్నారు.ప్రజాస్వామ్యదేశంలో ప్రశ్నించేహక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు.యుగంధర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ ఆగడాలకు నియోజకవర్గంలో హద్దు లేకుండా పోయిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



వీవోఏల సమ్మెపై నిర్బంధాన్ని ఆపాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ

వీవో ఏలు తన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా చేస్తున్న సమ్మె పై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అర్హత కలిగిన వారిని సీసీలుగా గుర్తించాలని పేర్కొన్నారు. సెర్ఫ్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 58 జీవో సవరణ ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 37 రోజులుగా వీవో ఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించకుండా పోరాటంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అరెస్టులు లాటి చార్జీలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మె పట్ల మొండి వైఖరిని నిరసిస్తూ శాంతియుతంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్న మహిళ వీవోఏలు అని చూడకుండా లాఠీచార్జీలు పిడి గుద్దులు,అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి ఏం న్యాయమని ప్రశ్నించారు. . సమస్యలు పరిష్కరించకుండా అదిరించి బెదిరించి నిర్బంధం ద్వారా ఉద్యమాలను ఆపాలని చూస్తే పోరాటం మరింత తీవ్ర చేస్తామని హెచ్చరించారు.

దళిత జాతిని కించపరిచే ఉద్దేశం నాకు లేదు

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

దళిత జాతిలో పుట్టిన నేను దళిత జాతిని అవమానపరిచే విధంగా మాట్లాడానని అనడం సబబు కాదని,నాకా ఉద్దేశం అసలే లేదని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని బండరామారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహణ ఆవిష్కరణ సభలో పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ కార్యక్రమం సాక్షిగా చెబుతున్న దళితజాతిని కించపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదని నా మాటలను వక్రీకరించి అన్యాయంగా నామీద అబాండాలు వేస్తున్నారన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద సీఎంతో కొట్లాడి తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేశామన్నారు.ఈ పథకంలో రాజకీయాలకు తావు లేకుండా దళితజాతిలోని అన్ని ఉపకులాలకు దళితబంధు పథకం వచ్చిందన్నారు.తిరుమలగిరి మండలంలో 2000 పైగా దళితులకు ఈ పథకంతో లబ్ధి చేకూరిందని తెలిపారు.ఈ



పథకంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన దళితులు కూడా లబ్ధిపొందారన్నారు.దీనిలో అవినీతి జరిగితే ఎవరికి అన్యాయం జరిగిందో ముందుకొచ్చి చెప్పాలన్నారు.తాను ఈ పథకం పేరుతో కమీషన్లు తీసుకున్నానని లేనిపోని ఆరోపణలు చేస్తూ అమాయక యువకులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, సర్పంచ్ ప్రణీత జేసీరెడ్డి, ఉపసర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య సైదులు, గడ్డం ఉప్పలయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కోమటిరెడ్డి జన్మదిన వేడుకలకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కేతెపల్లి

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ వెల్లంలో ప్రాజెక్టు దగ్గర జరిగిన పుట్టినరోజు వేడుకలకు మండలం నుండి ఆ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసుఫ్ జానీ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భయముత్తయ వెంకటేశ్వర్లు ఎల్లయ్య రాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా?

నవతెలంగాణ-చందంపేట

మండలంలోని నక్కలగండి ప్రాజెక్టును సోమవారం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే సందర్శించిన సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి రాత్రివేళలో వచ్చి చూస్తే ఏం కనిపిస్తుందని విలేకర్లతో మాట్లాడారని, తాము నక్కలగండి ప్రాజెక్టు వద్దకు బహిరంగచర్చకు సిద్ధమని, ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కల్యాణ్‌నాయక్ సవాల్ విసిరారు.మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.నక్కలగండి ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యే చెప్పినట్టుగా పనులు జరుగుతుంటే తాము ఏ శిక్షకైనా సిద్ధమని..లేకపోతే ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు బహిరంగక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, అసెంబ్లీకన్వీనర్ ఏటి కృష్ణ, మండల అధ్యక్షులు అంజినాయక్, గుండాల అంజయ్య, శివర్ల రమేశ్, యువ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పగిళ్ల సాగర్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు మల్లేశ్‌నాయక్, వినోద్‌రాథోడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ శ్రీశైలంరెడ్డి, శంకర్, చిలకరాజుశ్రీను, వడ్త్య భిక్షపతినాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ మండలఅధ్యక్షునిగా రామునాయక్

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలంలోని పొగిళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరంటోత్ రామునాయక్‌ను ఎస్టీ సెల్ మండలఅధ్యక్షునిగా నియమిస్తూ చిత్రియాల పీఏసీఎస్ చైర్మెన్ జాలే నర్సింహారెడ్డి మంగళవారం ఆయన నివాసంలో నియామకపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈకార్యక్రమంలో నరేష్, సంజీవ్,రమేశ్, శంకర్, మధు, నాగరాజు, విజయ్, నరేష్, జయంత్, నరహరి,నరేశ్, తదితరులు పాల్గొన్నారు.





వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

నాంపల్లి :ఇందిరాక్రాంతి పథకంలో పనిచేస్తున్న గ్రామసంఘం సహాయకుల సమస్యలను పరిష్కరించాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్కె సైదాభేగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో వీఓఏలు చేపట్టినసమ్మె మంగళవారంతో 37వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీఓఏలకు కనీసవేతనం రూ. 26వేలివ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులివ్వాలని కోరారు.రూ.10 లక్షల సాధారణబీమా కల్పించాలని, ఆరోగ్యబీమా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి ఎస్కె.ఫర్వాన, చంద్రకళ, సుజాత, అలివేలు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా వెంకటగిరిలోని శ్రీప్రగడ కోటయ్య స్మారక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ వారు హ్యాండ్లూమ్ టెక్నాలజీ లో మూడేండ్ల డిప్లొమా కోర్స్ 2023-24 విద్య సంవత్సరం ప్రవేశం కోసం ఈ నెల 17 నుండి జూన్ 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎస్. ద్వారక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని అసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు..అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని,1.7.2023 నాటికి బీసీ, జనరల్ అభ్యర్థులు 15 నుండి 23 సంవత్సరం ల వయస్సు,ఎస్,ఎస్టీ అభ్యర్థులు 25 సం.ల వరకు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.దరఖాస్తు, కోర్సు పూర్తివివరాలకు www.iihtvgr.com లేదా 9399936872 నెంబర్ ను లేదా ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ నల్లగొండ కార్యాలయం లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ మెయిన్ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, సీనియర్ నాయకులు నోముల చంద్రారెడ్డి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, కొల్లు నర్సయ్య, ఆదిమల్ల మధు, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, పాలెం వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, కొండ అంజమ్మ సురిగి జ్యోతి, కందాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలకేంద్రంలో మంగళవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజా నాయకుడన్నారు.ప్రజల మనిషి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధామాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి,ఎరుకల వెంకన్న, నర్సింహ, నరేష్, యాదయ్య, పందిరిఅశోక్, నాగిరెడ్డి,పింగల్‌రెడ్డి సత్యం, జానయ్య కోటేష్ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశంలో మార్పు కోసమే యువత బీఆర్ఎస్ వైపు



నవతెలంగాణ-నకిరేకల్

దేశంలో గుణాత్మకమైన మార్పు కోసమే యువత బిఆర్ఎస్ వైపు అడుగులు వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు, మంగళవారం మండలంలోని చందంపల్లి, కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామానికీ చెందిన సుమారు 200 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా స్నేహాభావంతో కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, కేసీఆర్ మీద ప్రేమతోనే యావత్ ప్రజానీకం ఆయన వెంట నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో గోలి ప్రవీణ్, గోలి నరేష్, కామన్ల అంజి, పట్టేటి సుమన్, బొప్పని మోజేష్, గోలి సతీష్, వంగూరి హేమంత్, పాలడుగు నవీన్, పాడిదల సందీప్, పాలడుగు వంశీ, హరి బాబు, భరత్ మనోహర్ చరణ్ తదితరులు ఉన్నారు.

భారత రాజ్యాంగగ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

నవతెలంగాణ-చండూర్

భారత రాజ్యాంగగ్రంథాన్ని ప్రతి పౌరునికీ ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అర్చన రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను మహారాజ్ ,మండల నాయకులు సుమన్ , రాజేష్ , మహేష్ , శంకర్ మహరాజ్, వెంకటేష్ ,శంకర్ , రాజ్ కుమార్, స్వామి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 58, 59 దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ అడవిదేవులపల్లి

జీవో నెంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టిన వారు క్రమబద్ధీకరణ కోసం ఈనెల 31 వరకు గడువు పెంచినట్లు తహసీల్దార్ దేశ్య తెలిపారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు.ఈనెల 31 లోపు లబ్దిదారులు మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.గతంలో దరఖాస్తు చేసుకొని తిరస్కరణకు గురైన వారు తిరిగి మరల దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా తమను సంప్రదించాలని కోరారు.

రైస్‌మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని పానగల్లులో ఉన్న రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును మంగళవారం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి రైస్ మిల్లును సందర్శించారు. మిల్లులో 100కు పైగా ధాన్యపు లారీలు అన్లోడ్ కాకపోవడంతో విషయం తెలుసుకొని జిల్లా సివిల్ సప్లై అధికారులతో కలిసి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు .రామ్ లక్ష్మణ్ మిల్లుకు కేటాయించిన ధాన్యానికి మించి అదనంగా ధాన్యపు లారీల రావడంతో రైతుల ఆందోళన అర్థం చేసుకొని మిల్లుకు అదనంగా మరికొంత ధాన్యాన్ని కేటాయించి వచ్చిన ధాన్యాన్ని మొత్తం దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారితో పాటు డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పజ్జూరు సర్పంచ్



మొయిజ్ తదితరులు వెంట ఉన్నారు.

మైనార్టీ విద్యార్థులకు మాక్ టెస్ట్‌లు

నవతెలంగాణ-నలగొండకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు సివిక్ సెంటర్ కోచింగ్ అకాడమీ ద్వారా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే మైనార్టీ విద్యార్థులకు ఆన్ లైన్ మాక్ టెస్ట్ ను ఈనెల 25, జూన్ 1, 8వ తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి గోశిక బాల కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన మైనార్టీ (ముస్లిం ,క్రైస్తవులు సిక్కులు, బౌద్ధులు, జైనులు,పార్సికులు) అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 24 వరకు నల్గొండ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్ మిర్యాలగూడ రోడ్డు నందు అందజేయాలని తెలిపారు.అర్హులైన ఆసక్తి కలిగిన మైనార్టీ అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని, ఇతర వివరముల కొరకు చరవాణి నెంబర్ 9494345471 సంప్రదించాలని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జేపీఎస్‌లు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణకు ఆదేశాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు చిట్యాల మండల పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.సర్వీస్ రెగ్యులర్ చేయటం పట్ల ప్రభుత్వము సానుకూల ప్రకటన చేయడం తో ఇందుకు చొరవ తీసుకున్న పంచాయితీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు గోలి మల్లేష్, ఉప్పునూతల నర్సింహ, తాటికొండ లింగస్వామి, హరికృష్ణ, మాధవ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గౌతం,సుధాకర్, శారద, వైష్ణవి, మౌనిక, వెంకన్న, ప్రసన్న లు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయ నున్నట్లు ప్రకటించి నందున హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాదగిరి , ఎం పి ఓ సత్యనారాయణ పి అర్ ఏఈ మోహన్ నార్కట్ పల్లి మండల జూనియర్ పంచాయతి కార్యదర్శులు నరేష్ గీతాంజలి, వెంకన్న, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ సువేక్షణ 2023 ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ వారోత్సవాలలో భాగంగా వెంకటాపురం శివనేనిగూడెం చిట్యాల మెప్మా విభాగం ఆర్పీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్ ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్ దుర్గారెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రాలలో పాత పుస్తకాలు, బట్టలు, బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు నిల్వ చేసుకోవచ్చునని కమిషనర్ తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో గల ప్రజలు తమ వద్ద ఉన్నటువంటి పాత వస్తువులను ఆర్ ఆర్ ఆర్ కేంద్రాల వద్ద అందజేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామ పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు కావడంతో ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు.బుధవారం తుంగతుర్తి గ్రామంలో సర్పంచ్ మెండే సైదులు విష్ణుప్రియ మురుగుకాలువల్లో చెత్తను మట్టిని సిబ్బంది చేపడుతున్న పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.గ్రామం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు.పజాసమస్యలపై స్పందిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు.రెండేండ్లుగా గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు రాకపోవడంతో సర్పంచులు సమస్యలను గాలికొదిలేశారు.కొంతమంది అప్పులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపారు.కొన్నిగ్రామాల్లో గ్రామపంచాయతీ ట్రాక్టర్లు రిపేరుకు గురై మూలనపడ్డాయి.నిధులు మంజూరు కావడంతో సర్పంచులు గ్రామాల్లో తిరిగి అభివృద్ధి పనులు ప్రారంభించారు.

26న మిర్యాలగూడలో మంత్రుల పర్యటన

ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 26న మిర్యాలగూడలో రాష్ట్ర మంత్రుల పర్యటన ఉన్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, వేములపల్లి మండలకేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు.10 15 నిమిషాలకు మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో బస్తీ దవాఖానను ప్రారంభిస్తారు.పట్టణంలోని ఏరియాస్పత్రిలో రూ.14 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేస్తారు.నియోజకవర్గవ్యాప్తంగా ఐదుకోట్లా 60 లక్షలరూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 28 పీహెచ్‌సీ సెంటర్ల పనులకు శంకుస్థాపన చేస్తారు.11.30 గంటలకు ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయసమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు.ఈ పర్యటనకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని కొత్తగూడెం గ్రామం వద్ద చోటుచేసుకుంది.మిర్యాలగూడ రూరల్ ఎస్సై దోరేపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.ఏపీలోని పల్నాడు జిల్లా గురజాలకు చెందిన మంచికంట్ల వాసు (45) మిర్యాలగూడకు పని నిమిత్తం కారులో వస్తుండగా కారు డ్రైవర్ శ్రీనివాస్ అజాగ్రత్తగా కారు నడుపుతుండడంతో మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ శివారులోకి రాగానే కిలోమీటర్ రాయికి కారు ఢీకొనడంతో కారులోని వాసుకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో డ్రైవర్ శ్రీనివాస్ కాలుకు తీవ్ర గాయాలుకావడంతో గమనించిన స్థానికులు ఏరియాస్పత్రికి వైద్యచికిత్స నిమిత్తం తరలించారు.వాసు మృతదేహాన్ని పోస్టుమార్టం ఏరియాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన...

- అక్రమంగా నిర్మాణం చేపడుతున్న
- ఫంక్షన్ హాల్ పనులను ఆపాలని నోటీసులు
- రెవిన్యూ అధికారులకు ఫంక్షన్ హాల్ నిర్మాణం పై పట్టింపు లేదా...?
- వారం రోజుల క్రితమే అక్రమ కట్టడాలను ఆపమని చెప్పాం
- నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు ఎలా చేపడుతాడు..?

నవతెలంగాణ -మునుగోడు

మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 78 లో గల అసైన్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్ పై మంగళవారం నవ తెలంగాణలో ప్రచురితమైన "అసైన్డ్ భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణం" అనే కథనానికి స్పందన వచ్చింది. మునుగోడు గ్రామ కార్యదర్శి ఎస్ మురళీమోహన్ తమ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఫంక్షన్ హాల్ నిర్వాహకుడికి నిర్మాణ పనులు ఆపాలని నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఎస్ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఎలాంటి అక్రమ కట్టడాలు నిర్మించిన సహించేది లేదని హెచ్చరించారు . అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఫంక్షన్ హాల్ పై నవతెలంగాణ ప్రచురించిన కథనానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

రెవిన్యూ అధికారులకు ఫంక్షన్ హాల్ నిర్మాణం పై పట్టింపు లేదా...?

మునుగోడు మండల కేంద్రంలోని చండూర్ రోడ్ లో గల సర్వేనెంబర్ 78 లో గల



అసైన్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నప్పటికీ పట్టించుకోని చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి . ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులు ఆపమని అధికారులు చెప్పినప్పటికీ నిర్మాణ పనులను ఆపకుండా చేపట్టడంలో అంతర్యం ఏమిటి ..? అధికారుల ఆదేశాలు ఆ ఫంక్షన్ హాల్ నిర్వాకుడికి పట్టవా..? లేక అధికారులు అలాగేనే ఆదేశిస్తారు ఆ తర్వాత పట్టించుకోరు లే అనే నిర్లక్ష్యమా..? నిత్యం వేలాదిమంది తిరిగే రహదారి వెంటే అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే పట్టించుకోని అధికారులు అంతర్గతంగా నిర్మాణం చేపడుతున్న పనులలో చర్యలు ఎలా తీసుకుంటారు అనే చర్చ మొదలైంది . మంగళవారం నవ తెలంగాణ ప్రచురించిన కథనంపై మండల తాసిల్దార్ కిష్టారెడ్డిని వివరణ కోసం నవ తెలంగాణకు కు

తహసీల్దార్ కు ఫోనులో జరిగిన సంభాషణ..

నవతెలంగాణ: నమస్కారం సార్..

తహసీల్దార్ : నమస్తే

నవతెలంగాణ : మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 78లో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పై నవతెలంగాణలో ప్రచురీక్షణమైన కథనంపై స్పందన ఏంటి సార్..

తహసీల్దార్ : ఆ న్యూస్ ను నేను చదవలేదు ..

నవతెలంగాణ : సర్వేనెంబర్ 78లో అసైన్ భూములు నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణంకు ఏమైనా అనుమతులు తీసుకున్నారా సార్..

తహసీల్దార్ : అసైన్డ్ భూమికి అనుమతులు ఎలా ఇస్తాం ..

నవతెలంగాణ : అసైన్డ్ భూమిలో అక్రమ కట్టడాలు ఎలా కడుతున్నారు సార్..

తహసీల్దార్ : ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయా..? పది రోజుల క్రితమే పనులను నిలిపివేయమని చెప్పాము కదా..?

నవతెలంగాణ : సోమవారం నిర్మాణ పనులు చేపడుతుండడంతోనే నవతెలంగాణ ప్రత్యేక కథనం ప్రచురించడం అయినది సార్..

తహసీల్దార్ : ఆపమని చెప్పినంక అట్లా ఎలా నిర్మాణం చేపడతాడు అసైన్డ్ భూమిలో నిర్మాణం చేపట్టడం నేరం ఆపకపోతే రెవిన్యూ పరమైన చర్యలు తీసుకుంటాం.

కృష్ణా జలాల రాకతో నా కల సహకారం అయింది

- సెల్ ఫోన్ మెసేజ్ తో సీఎంలు కదులుతారు
- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ 80 స్థానాలు గెలుస్తుంది.
- ప్రజలే నా బలం.. ప్రజలకు నా దేహంతో చెప్పులు కుట్టించిన తక్కువే..
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకల్లో వెల్లడి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతు బిడ్డగా రైతుల మనోవేదన అర్థం చేసుకున్న రైతుగా బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు 12 కిలోమీటర్ల స్వరంగ మార్గం ద్వారా పానగల్ నుంచి బ్రాహ్మణ వెల్లంల కు కృష్ణా జలాలు రాకతో నా కల సహకారం అయిందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటీ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల స్వగ్రామంలో ఆయన 60వ జన్మదిన వేడుకలను బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి జరుపుకున్నారు. మొదటగా నార్కట్ పల్లి పట్టణం నుంచి బ్రాహ్మణ వెల్లంలకు కార్యకర్తలతో కలిసి ద్వి చక్రవాహనాలు కారులతో భారీ ర్యాలీతో బ్రాహ్మణవెల్లం ల చేరుకున్నారు. కార్యకర్తలు క్రేన్ సహకారంతో గజమాలను వేశారు. ప్రాజెక్టులో కృష్ణమ్మ తల్లికి చీర, సార, పూలు పసుమ కుంకుమలను నీటిలో వదిలి పూజలు నిర్వహించారు.

సెల్ ఫోన్ మెసేజ్‌తో సీఎంలు కదులుతారు



కాంగ్రెస్ కార్యకర్తలు వెంకట్ రెడ్డి కాబోయే సీఎం అని నినాదాలు చేస్తా ఉంటే సీఎం పదవి గొప్పది కాదని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి తాను ఎమ్మెల్యేగా ఉండి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నీ మూడుసార్లు తీసుకొచ్చానని ఒక్క సెల్ ఫోన్ మెసేజ్ తో సీఎంలు కదులుతారని పేర్కొన్నారు. తాను తలుచుకుంటే సీఎం కావడం పెద్ద విషయం కాదని అలాంటి కోరికలు తనకు లేవని పేర్కొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ 80 స్థానాలు గెలుస్తుంది

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను రాష్ట్రంలో 80 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని దీనికి నిదర్శనం బ్రాహ్మణ వెల్లంల జన్మదిన వేడుకల సమావేశమే నిదర్శనం అన్నారు . రానున్న మూడు నెలలు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజలే నా బలం.. ప్రజలకు నా దేహంతో చెప్పులు కుట్టించిన తక్కువే..

ప్రజలే నా బలం ప్రజలు ఇచ్చిన పదవి ఎమ్మెల్యే అని ప్రజల సహకారంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని ప్రజలకు నా దేహంతో చెప్పులు కుట్టించిన తక్కువేనని పుట్టినరోజు వేడుకల్లో ఉద్యోగంతో ఊగిపోయారు. నేను ఏ పదవిలో ఉన్న ఎక్కడ ఉన్నా ఇలాగా ఉంటానని బతికినంత కాలం ఏ లా బతికాం అనేది కాదు చనిపోయిన తర్వాత తన గురించి ప్రజలు చెప్పుకునే విధంగా జీవించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, నకిరేకల్ ఇంచార్జ్ దైద రవీందర్, గుమ్మల మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉ షయ్య, కోమ్మనబోయిన మల్లేష్, మాదాసు చంద్రశేఖర్,, భూపాల్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ప్రతిష్ట పురస్కార్ నేషనల్ అవార్డు అందుకున్న శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం కొమ్మపల్లి గ్రామానికి చెందిన బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌కు వర్తి వెల్‌నెస్ ఫౌండేషన్ లక్నో ఉత్తరప్రదేశ్ ఆధ్వర్యంలో ఫౌండర్ ప్రెసిడెంట్ మానసి బాజ్‌పాల్ కో ఫౌండర్ సౌమ్యా బాజ్‌పాల్ రాష్ట్రీయ ప్రతిష్ట పురస్కార్ జాతీయస్థాయి అవార్డును అందించారు.సమాజానికి చేసిన సేవలను గుర్తించి 20 ఏండ్లలో పాల్గొన్న వివిధ ఉద్యమాల సర్వే ఆధారంగా చేసుకొని వీరి సేవలను గుర్తించి అవార్డును ఎన్నిక చేసి అందించారు.జాతీయస్థాయిలో అవార్డు అందిస్తున్నందుకు ప్రజాసేవలో అన్ని వర్గాల ప్రజలకు నిస్వార్థంతో తనపై బాధ్యత ఉంచిన అన్ని సంస్థలకు అవార్డు అందించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



మాదిగల్ని విస్మరించిన ఎమ్మెల్యే కిశోర్‌కు భవిష్యత్‌లో పుట్టగతులు ఉండవు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తుంగతుర్తి నియోజకవర్గం లో మాదిగల్ని విస్మరించిన ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌కు భవిష్యత్‌లో పుట్టగతులు ఉండవని మహాజన సోషలిస్ట్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జియాతాకుల రాజన్న మాదిగ అన్నారు.మంగళవారం స్థానిక జిల్లాకేంద్రంలో కొత్తబస్టాండ్ దగ్గర డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్‌ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధానంగా ఉద్యమంలో పాల్గొన్న వర్గం మాదిగ జాతి తెలంగాణ ఉద్యమాన్ని మోయలేని స్థితిలో ఉన్న కేసీఆర్ కొంతమంది నాయకులు ఉంటే, ఆనాడు మహాజననేత మందకృష్ణ మాదిగ తెలంగాణ ఉద్యమాన్ని అంబేద్కర్ అందించిన రాజ్యాంగా ఆర్టికల్ 3 స్ఫూర్తినందుకుని ఉద్యమించిన చరిత్ర తమ సంఘానికి ఉందని గుర్తు చేశారు.తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌అక్రమ దందాలతో ప్రజాధనాన్ని రూ.వేల కోట్లు దోపిడీ చేసుకుని మదమెక్కి అహంకారంతో ప్రశ్నించిన వారిపైన దాడులు చేస్తూ,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని,దళితుల్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తూ బలుపుతో మాట్లాడుతున్నాడని ఆరోపించారు.నువ్వొక్క దళితుడవేనన్న విషయాన్ని మరిచిపోయి,నువ్వు ఏనాటికైనా దొరవు కావని, దురహంకారం తగదని హెచ్చరించారు.వెంటనే అనుచిత వ్యాఖ్యలను వెనుక్కు తీసుకొని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఎర్ర వీరస్వామిమాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ,నాయకులు కనుకుంట్ల వెంకన్నమాదిగ, ములకలపల్లి రవిమాదిగ, దాసరి వెంకన్నమాదిగ, పుట్టల మల్లేష్,దైదవెంకన్న, దైదశ్రీనివాస్‌మాదిగ,చింత వెంకన్న, చెరుకుపల్లి అర్జున్, సుమన్‌మాదిగ,చింత వినయ్‌బాబు మాదిగ, లంజెపెల్లి సురేష్,ఇరుగు మధు తదితరులు పాల్గొన్నారు

రైల్వేస్టేషన్ సమీపంలో వ్యక్తిపై హత్యాయత్నం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నలుగురు కలిసి కత్తితో వ్యక్తిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం గ్రామానికి చెందిన జలంధర్ అనే వ్యక్తి పట్టణంలో ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తు మెకానిక్ పనిచేస్తున్నాడు. కాగా త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన సంతోష్ అనే వ్యక్తితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు పని నిమిత్తం జలంధర్‌ను మిర్యాలగూడ రైల్వే స్టేషన్



సమీపంలోకి తీసుకెళ్లగా ఒక్కసారిగా ఆ నలుగురు జలంధర్‌ను కత్తితో దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన జలంధర్‌ను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వెంటనే జలంధర్ ను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహులు తెలిపారు. హత్యకు సంబందించిన వివరాలు తెలియాల్సి ఉంది.